# బాల్య వివాహాలు జరగకుండా చూడాలి



- బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- శివ్వంపేటలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు

**శివంపేట్ అక్టోబర్ 31 (సిరి న్యూస్)** :బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం శివ్వంపేటలో డబ్ల్యూడిసిడబ్ల్యూ (మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ) ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, పిల్లలు అభివృద్ధిపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా గ్రామాలు, తండాల్లో ప్రజలకు అవగాహన కల్పించి బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు, బాల్య వివాహాలు జరిగితే అంగన్వాడీ, ఆశా, పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతని హెచ్చరించారు. మెదక్ జిల్లాను బాల్యవివాహాలు జరగని జిల్లాగా మార్చాలని తెలిపారు. పిల్లలందరూ బడిలో ఉండాలన్నారు. పిల్లల చేత పనిచేయడం నేరమని తెలిపారు. కిశోర బాలికలకు సంబంధించిన వివరాలు బి ఎల్ ఓల వద్ద ఉండాలన్నారు. కిషోర్ బాలికలు ఎక్కడ చదువుతున్నారు, ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు అన్న విషయం తప్పనిసరిగా సేకరించాలని సూచించారు.




అనంతరం డిడబ్ల్యూఓ హేమ భార్గవి మాట్లాడుతూ గ్రామాలు తండాల్లో బాల్య వివాహాల నిర్మలనకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా డబ్ల్యూడిసిడబ్ల్యూ, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ కమలాద్రి, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు సంతోష, వసుమతి, ఐకెపి, అంగన్వాడి, ఆశ, పంచాయతీ సెక్రటేరియట్ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఐదేళ్లు కష్టపడితే జీవితాంతం లాభాలే

- అదనపు కలెక్టర్ నగేష్




**మెదక్ (ప్రతినిధి:సిరి న్యూస్) :** ఆయిల్ పామ్ సాగు ఒక కల్పవృక్షం లాంటిదని,ఐదేళ్లు శ్రద్ధగా ఆయిల్ ఫామ్ మొక్కలను పెంచితే జీవితాంతం రైతులకు నిరంతర ఆదాయం వచ్చే పంట ఆయిల్ ఫామ్ పంట అని అన్నారు. శుక్రవారం హవేలీఘనాపూర్ మండలంలోని రైతు వేదిక వద్ద ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ లు సంయుక్తంగా జిల్లాలోని సహకార సంఘాల సీఈవోలు, రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తున్నాయన్నారు. ఒకసారి ఆయిల్ ఫామ్ పంట దిగుబడి రావడం ప్రారంభమైతే 25-30 సంవత్సరాలపాటు వరుసగా ఆదాయం వస్తుంది అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు వల్ల రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అన్నారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో ఆయిల్ ఫాం సాగును చేపట్టవచ్చు అన్నారు.

# ఉల్లి తిమ్మాయిపల్లిలో సివిల్ రైట్స్ కార్యక్రమం



**చేగుంట అక్టోబర్ 31 (సిరిన్యూస్) :**చేగుంట మండల పరిదిలోని ఉల్లి తిమ్మాయిపల్లిలో గ్రామంలో తాసిల్దార్ శివప్రసాద్,ఎస్ ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి, హాస్టల్ వార్డెన్ రమేష్ ఆధ్వర్యంలో,సివిల్ రైట్స్ కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ కులస్తులను ఎవరైనా కులం పేరుతో దూషించిన, గుడిలో రాకుండా అడ్డుపడిన, వారి పైన, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేస్ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు, గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరుపున 50 వేల రూపాయలు నగదు. , విదేశీ చదువుల. కొరకు ఆర్థిక స్తోమత లేకపోతే, విదేశీ చదువు కొరకు వెళ్లాలనుకునే వారికి రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది, అన్నారు, ఈ కార్యక్రమం లో తాసిల్దార్ శివ ప్రసాద్, ఎస్ ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,చేగుంటఎస్సీ హాస్టల్ వార్డెన్ రమేష్, జిపిఓ భాస్కర్, గ్రామ సెక్రెటరీ స్వాతి, రెవెన్యూసిబ్బంది, మహిళలు, గ్రామ ప్రజలు రాకేష్ తదితరులు పాల్గొన్నారు,

# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**శివంపేట్ అక్టోబర్ 31 (సిరి న్యూస్) :** శుక్రవారం శివంపేట మండల కేంద్రంలోని ప్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎట్టిపరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు నష్ట పోకుండా దళారులను ఆశ్రయించకుండా చూడాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అన్నారు. రైతులు తెచ్చిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూడాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , ఆర్డిఓ మైపాల్ రెడ్డి, ఎమ్మార్వో కమలాద్రి, పిఎసిఎస్ సీఈవో మధు యాదవ్, మెదక్ జిల్లా రైతు రక్షణ సమితి గౌరవ అధ్యక్షులు అక్కమోళ్ల మైసయ్య యాదవ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిటీ 2కె ర్యాలీ




**శివంపేట్ అక్టోబర్ 31 ( సిరి న్యూస్)** : శివంపేట మండల కేంద్రంలో ఎస్సై చల్లా మధుకర్ రెడ్డి పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ 2 కే ర్యాలీ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు పోలీస్ స్టేషన్ నిలయం ముందు నుండి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీ నిర్వహించిన అనంతరం శివంపేట మండల ఎస్సై మధుకర్ రెడ్డి మాట్లాడుతూ మనమంతా కలసి దేశా ఐక్యత, సోదర భావం, ఆరోగ్య జీవన విధానం పట్ల జాగ్రత్తతో నడిచే సమాజం సృష్టించుకుందాం మనమందరం మన దేశానికి మంచి పేరు తేవాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఎస్సై మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు, చింతల కర్ణాకర్ రెడ్డి, , మండల మైనార్టీ యువ నాయకులు షేక్ అలీ, శివంపేట గ్రామ యువకులు, మరియు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మనోహరాబాద్ లో పోలీసుల ఏకే రన్




**మ నోహ రాబాద్, అక్టోబర్ 31. సిరి న్యూస్) :** భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని, సమ సమాజ నిర్మాణం కోసం పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకొని అమరవీరుల వారోత్సవాన్ని పుర స్కరించుకొని శుక్రవారం మనోహరాబాద్ లో ఎస్సై సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు, విద్యార్థులు పాల్గొని ఏ కే రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దండుపల్లి నుండి మనోహరాబాద్ వరకు జాతీయ రహదారి వెంట పోలీసులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సుభాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలలో దేశ ఐక్యత, సామరస్య భావాలు, దేశభక్తి, జాతీయ ఏకతా, మరియు ఐక్యత ఆత్మను పెంపొందించడం కోసం లక్ష్యంగా ఈ ఏకే రన్ అని ఎస్ఐ తెలిపారు. సమాజంలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని ఎస్సై తెలిపారు. వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమాజం కోసం పాటుపడాలని ఆయన సూచించారు.